


బీఆర్ఎస్ ఎన్నికల ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్‌కుమార్, ఎమ్మెల్యే బేతి

## ఉప్పల్ బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచార రథం ప్రారంభం

ఉప్పల్, జూన్ 19 : ఉప్పల్ భగాయత్‌లో ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి తయారు చేయించిన బీఆర్ఎస్‌పార్టీ ఎన్నికల ప్రచార రథాన్ని సోమవారం రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌పార్టీకి ప్రజల్లో ఆదరణ పెరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు దేవేందర్‌రెడ్డి, ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్లు పావనీరెడ్డి, ధన్‌పాల్‌రెడ్డి, టీంబీఎస్ఆర్ వ్యవస్థాపకులు సుమంత్‌రెడ్డి, నేతలుఉన్నారు.

## ప్రతి ఒక్కరూ యోగా సాధన చేయాలి..

రామంతాపూర్, జూన్ 19: పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో పతంజలి యోగా సమితి సంయుక్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగాఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు చేతన, శ్రీవాణి, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, మధురాచారిటబుల్ ట్రస్టు చైర్మన్ లక్ష్మారెడ్డి, యోగా గురువు డాక్టర్ సత్యారెడ్డి,నాయకులు పాల్గొన్నారు.

**అభివృద్ధి పనులకు శంకుస్థాపన..**

రామంతాపూర్ డివిజన్ లక్ష్మీకాంత్‌నగర్‌లో రూ.34 లక్షలతో కల్వర్టు నిర్మాణం,రాంశంకర్‌నగర్‌లో రూ.11.20లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు పనులకు కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్‌రావుతో కలిసి ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఈఈ నాగేందర్, డీఈ నాగమణి, ఏఈ సుష్మా, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించుదాం

కాప్రా, జూన్ 19: మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని కాప్రాడివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజు అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని ఎన్ఆర్ఐ కాలనీ పార్కులో స్థానికులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి కార్పొరేటర్ మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఏఈఈ అభిషేక్, భాస్కర్ గౌడ్, పవన్‌కుమార్, వెంకటేశ్, సోమ్‌నాథ్, శ్రీకాంత్‌గౌడ్, బాలునాయక్, శ్రీనివాస్, రవి, కాలనీ అధ్యక్షుడు అంజయ్య, ప్రధాన కార్యదర్శి నాంపల్లి రవి, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## కళాకారుడికి బీఎల్ ఆర్ ట్రస్టు చేయూత..

రామంతాపూర్, జూన్ 19 : ఆస్ట్రేలియాలో జరిగే వరల్డ్ పేపర్ ప్రజెంటేషన్‌కు సెలక్ట్ అయిన రామంతాపూర్ నెహ్రూనగర్‌కు చెందిన నిఖిల్‌కుమార్‌కు బీఎల్ఆర్ ట్రస్టు చేయూతనిచ్చింది. సోమవారం ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షుడు, బీఆర్ఎస్ రాష్ట్ర నా యకుడు బండారు లక్ష్మారెడ్డి అతని ఇంటికి వెళ్లి నగదు సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ ట్రస్టు ఆధ్వర్యంలో పేద కుటుంబాలకు, పేద విద్యార్థులకు సహాయం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతినగర్ కాలనీ అధ్యక్షుడు బొబ్బల వెంకట్‌రెడ్డి, ట్రస్టు ప్రతినిధులు ఇంద్రానగర్ అధ్యక్షుడు ఆపిల్ శ్రీను, నేతాజీనగర్ అధ్యక్షుడు చాంద్‌పాషా, సూరంశంకర్, బోసాని పవన్‌కుమార్, నరేశ్, జహంగీర్, చిన్నారావు, యాకాంత్, ఆనంద్, పలువురు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**జవహర్‌నగర్, జూన్ 19:** ఓ వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి యాప్రాల్ కౌకూర్‌లో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ సీతారాం కథనం ప్రకారం... దమ్మాయిగూడ సాయిబాబానగర్‌లో మహ్మద్ మహబూబ్ కుటుంబ సభ్యులతో కలిసి నివాసముంటున్నాడు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మహబూబ్(50) ఆదివారం భార్య గౌసియాతో కలిసి కౌకూర్ దర్గాలో నిద్ర చేయడానికి వెళ్లారు. సోమవారం ఉదయమే మహబూబ్ నిద్రలేచి ఇంటికి వస్తున్న క్రమంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. భార్య నిద్రలేచి చూడగా.. మహబూబ్ కనిపించకపోవడంతో చుట్టుపక్కలా వెతికి... ఆటోలో ఇంటికి వస్తుండగా జీకే ఫ్రైడ్ సమీపంలో రోడ్డు ప్రమాదంలో మహబూబ్ మరణించినట్లు గుర్తించింది. పోలీసులకు సమాచారం అందించగా ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి, కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



టాస్ వేసి టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి మల్లారెడ్డి.

**శామీర్‌పేట, జూన్ 19 :** దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తూంకుంట మున్సిపాలిటీలోని 16 వార్డులలో క్రికెట్ టోర్నమెంట్‌ను సోమవారం హకీంపేటలోని డీఎంఏఆర్‌సీ క్రికెట్ అకాడమిలో మంత్రి మల్లారెడ్డి ప్రారంభించారు. మొత్తం 16 వార్డుల నుంచి 16 టీమ్స్ పాల్గొన్నాయి. బీఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మహేందర్‌రెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని ప్రాంరభించారు.

## మానసికోల్లాసానికి క్రీడలు దోహదం

**మేడ్చల్, జూన్19:** మానసికోల్లాసానికి క్రీడలు దోహదపడుతాయని మైసమ్మగూడలోని సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాల కార్యదర్శి టీవీ రెడ్డి అన్నారు. కళాశాలలో రోజమ్మ మెమోరియల్ రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ మీట్ ఫిజికల్ ఎడ్యూకేషన్, స్పోర్ట్స్ క్లబ్ ఆఫ్ స్పెక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ క్రీడలను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ క్రీడల్లో కబడ్డీ 20 టీంలు, ఫుట్‌బాల్ 20 టీంలు, వాలీబాల్ 10 టీమ్‌లు పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీలత, డైరెక్టర్ సరోజా రెడ్డి, ఫాకల్టీ కో ఆర్డినేటర్స్ డాక్టర్ జేవీ రత్నకుమార్, అభిషేక్ సింగ్, స్టూడెంట్ కో ఆర్డినేటర్స్ సాయికుమార్, ప్రశాంత్, పీఆర్వో రవి సుధాకర్, ఏవో ప్రభాకర్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తాగునీటి పైపులైన్ పనులు ప్రారంభం

**బోడుప్పల్, జూన్19:** బోడుప్పల్ నగరపాలక సంస్థ పరిధిలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించామని బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి అన్నారు. సోమవారం రూ.11లక్షల నిధులతో తాగునీటి పైపులైను పనులను డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీరవిగౌడ్, కార్పొరేటర్ కొత్త దుర్గమ్మతో కలిసి ప్రారంభించారు. ఫ్రీవిలేజ్ కాలనీ, వివేక్‌నగర్, సాయిరెసిడెన్సీ, టెలిఫోన్‌కాలనీ, రెడ్డి కాలనీ, యాదాద్రి కాలనీకి తాగునీటి సమస్య త్వరలోనే తీరనుందని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు చందర్‌గౌడ్, పద్మారెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## కీసర గుట్టలో మహన్యాస పూర్వక రుద్రాభిషేకం

**కీసర, జూన్ 10:** కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామికి సోమ వారం వేదపండితులు మహన్యాస పూర్వరుద్రాభిషేకాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.

## కుట్టు శిక్షణ తరగతులు ప్రారంభం

**మేడ్చల్ రూరల్, జూన్ 19:** మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామంలో అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణా తరగతులను సోమవారం ప్రారంభించారు. మూడు నెలల పాటు నిర్వహించే ఈ శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకుని స్వశక్తితో ఎదగాలని ఫౌండేషన్ ఫౌండర్ బాలచంద్ర, సర్పంచ్ సురేందర్ ముదిరాజ్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెంటమ్మ, కుట్టు శిక్షణ ట్రైనర్ అనిత, వార్డు సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి

**మేడ్చల్, జూన్ 19:** విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని సినీ హీరో సుమన్ సూచించారు. మేడ్చల్ పట్టణానికి చెందిన 15 మంది విద్యార్థులు బ్లాక్ బెల్ట్ సాధించిన సందర్భంగా సుమన్‌ను కలిశారు. వారిని సుమన్ ప్రత్యేకంగా అభినందించారు.కార్యక్రమంలో యూనివర్సల్ 369 ఫౌండర్ సాయికుమార్, శ్రీకాంత్‌ను సుమన్ సన్మానించారు.

## శామీర్‌పేట చెరువులో యువకుడు గల్లంతు

**శామీర్‌పేట, జూన్ 19:** శామీర్‌పేటలో చెరువులో స్నానానికి వెళ్లిన యువకుడు గల్లంతయ్యాడు. పోలీసుల కథనం ప్రకారం...ఒరిస్సా రాష్ట్రం గజపతి జిల్లా పల్లికేండి గ్రామానికి చెందిన జునేశ్ కర్జీ(30) నలుగురు మేస్త్రీలతో కలిసి శామీర్‌పేట పెద్దమ్మ కాలనీలో నివాసం ఉంటున్నాడు. వారంతా సోమవారం శామీర్‌పేట చెరువులో స్నానం చేసేందుకు దిగాడు. అయితే జునేశ్ లోతులోకి వెళ్లి, నీట మునిగిపోయాడు. అతడిన్ని రక్షించేందుకు మిగితా వారు ప్రయత్నించినా సాధ్యం కాలేదు. వెంటనే వారు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న జునేశ్ జాడ కనుగొనేందుకు గజ ఈతగాళ్ల సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. ఈ మేరకు కేసు నమోదు చేశారు.

## చెరువు కబ్జాను నిరూపిస్తే పదవులకు రాజీనామా చేస్తాం..

**కీసర, జూన్ 19:** మంత్రి చామకూర మల్లారెడ్డి అండదండలతో చీర్యాల్‌లోని చెరువులను కబ్జాలు చేసి అక్రమంగా ఇండ్లు నిర్మిస్తున్నారని కొంతమంది ఎలాంటి ఆధారాలు లేకుండా ఆరోపించడం పట్ల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బెస్త వెంకటేశ్, ఎంపీపీ మల్లారపు ఇందిరలక్ష్మీనారాయణ, చీర్యాల్ సర్పంచ్ తుంగ ధర్మేందర్‌లు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కీసర మండలం చీర్యాల్ పంచాయతీ కార్యాలయం ఎదుట సోమవారం మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చీర్యాల్ గ్రామంలో చెరువులను కబ్జా చేసి ఇళ్లు నిర్మిస్తున్నట్లు ఆధారాలు తీసుకొచ్చి నిరూపిస్తే మా పదవులకు రాజీనామా చేస్తామని సవాల్ వారు విసిరారు.

## విద్యా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

**మేడ్చల్ కలెక్టరేట్, జూన్ 19:** ఈనెల 20న విద్యాదినోత్సవాన్ని విజయవంతం చేసేలా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అమోయ్ కుమార్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని విద్యా సంస్థల్లో ఉదయం పతాక వందనం చేయాలని, మన ఊరు-మన బడి పాఠశాలలను ప్రారంభోత్సవం చేయాలన్నారు.అనంతరం విద్యారంగంలో వచ్చిన మార్పులను వివరించాలని కలెక్టర్ సూచించారు. కలెక్టరేట్‌లో జరిగే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి మల్లారెడ్డి విచ్చేస్తారని తెలిపారు.

## బాలుడు ఆత్మహత్య

**కీసర,జూన్19:** ఓ విద్యార్థి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన కీసర పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కీసరకు చెం న సుధాకర్,సరతి కుమారుడు రాహుల్ (16) సోమవారం ఇంట్లో గొడవపడి యాదాద్రి జిల్లాలోని పర్వాతాపూర్ గుట్టల వద్ద పురుగుల మందు తాగాడు.అనంతరం తల్లిదండ్రులకు వీడియో కాల్ చేసి తాను చనిపోతున్నట్లు తెలిపాడు. హుటాహుటిన తల్లిదండ్రులు, అతని స్నేహితులతో కలిసి ఘటనా స్థలానికి చేరుకొని పురుగుల మందు తాగిన రాహుల్‌ను 108లో ఈసీఐఎల్‌లోని శ్రీకర దవాఖానలకు తరలించగా చికిత్స పొందుతూ రాహుల్ మృతి చెందాడు.

**పురుగుల మందు దుకాణం ఎదుట ఆందోళన**

బాలుడికి ఏ విధంగా పురుగుల మందును అమ్ముతారని మృతుడి తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. వారికి మద్దతుగా స్థానికులు కూడా నిలిచారు. ఫర్టిలైజర్ షాపు యజమానిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

## మున్నూరుకాపు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి

**మేడ్చల్ కలెక్టరేట్, జూన్ 19:** జనాభా ప్రాతిపదికన మున్నూరు కాపు కార్పరేషన్‌ను రూ.5వేల కోట్లతో ఏర్పాటు చేయాలని మున్నూరు కాపు సంఘం నాయకులు సోమవారం కలెక్టరేట్‌లో అధికారులకు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం సమర్పించిన వారిలో జిల్లా అధ్యక్షులు హన్మంతరావు, నాయకులు ఈశ్వరయ్య, రఘురాం, వేణు, వీరేశ్, తదితరులు ఉన్నారు.

## ఇంజినీరింగ్ విద్యార్థి ఆత్మహత్య

**ఘట్‌కేసర్ రూరల్, జూన్ 19:** ఓ ఇంజనీరింగ్ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఘట్‌కేసర్ రైల్వే స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. రైల్వే పోలీసుల కథనం ప్రకారం.. ఘట్‌కేసర్ రైల్వే స్టేషన్ పరిధి మాధవరెడ్డి వంతెన సమీపంలో యదాద్రి జిల్లా బీబీనగర్ మండలం, నెమురుగొమ్ముల గ్రామానికి చెందిన ఇంజినీరింగ్ విద్యార్థి కుంచార సాయికుమార్(22) రైలుకు ఎదురెళ్లి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కొంత కాలంగా సాయికుమార్ చెడు వ్యసనాలకు లోనై అప్పుల పాలయ్యాడు. అప్పులు తీర్చాలని ఒత్తిడి చేయడంతో మనస్తాపానికి గురైన సాయికుమార్ సోమవారం రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు.శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం బంధువులకు అప్పగించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

## బాల్యమిత్రుడికి పూర్వ విద్యార్థుల అండ

**ఘట్‌కేసర్ రూరల్, జూన్ 19:** తోటి మిత్రుడికి పూర్వ విద్యార్థులు అండగా నిలిచారు.ఏదులాబాద్ గ్రామానికి చెందిన జడ్పీ ఉన్నత పాఠశాలలో 2010-11 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బాల్యమిత్రుడు మేకల బాలుగౌడ్ కుటుంబ సభ్యులకు రూ. 20 వేలు, మర్రిపల్లిగూడ గ్రామానికి చెందిన చిలుగూరి రాజశేఖర్ కుటుంబానికి రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని సోమవారం వారికి అందజేశారు.